మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 10.12.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 165 ‖ వెల (Price) రూ.6.50 | దశమి | PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD | www.ntnews.com /ntdailyonline


మంగళవారం, సూర్యోదయం: 6-35, సూర్యాస్తమయం: 5-42. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: దశమి తెల్లవారుజామున 3-43 వరకు. నక్షత్రం: ఉత్తరాభాద్ర పగలు 1-30 వరకు. వర్జ్యం: రాత్రి 12-40 నుంచి రాత్రి 2-09 వరకు. రాహుకాలం: పగలు 2-55 నుంచి సాయంత్రం 4-19 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-49 నుంచి ఉదయం 9-33 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-51 నుంచి రాత్రి 11-43 వరకు. అమృతకాలం: ఉదయం 8-59 నుంచి ఉదయం 10-29 వరకు.







## రాహుల్ చేస్తే రైట్.. బీఆర్ఎస్ చేస్తే అరెస్ట్

అదానీ వ్యతిరేక నిరసనల్లో కాంగ్రెస్ ద్వంద్వవైఖరి.. పార్లమెంట్‌కు టీషర్టులతో ఆ పార్టీ ఎంపీలు

అదానీ-రేవంత్ బంధంపై టీషర్టులతో బీఆర్ఎస్ నిరసన.. అసెంబ్లీకి రాకుండా ఎమ్మెల్యేల అరెస్ట్ › 2

## మాజీ సర్పంచ్‌ల నిర్బంధం

పెండింగ్ బిల్లుల కోసం పోరుబాట

అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా కట్టడి

అడ్డుకుని అరెస్టు చేసిన పోలీసులు › 11

## గ్రూప్- 2 వాయిదాకు హైకోర్టు నిరాకరణ

ఏర్పాట్లు జరిగినందున జోక్యం చేసుకోలేమన్న న్యాయస్థానం › 10

## మతం ఆధారంగా రిజర్వేషన్ ఉండొద్దు

పశ్చిమ బెంగాల్‌లో ముస్లింలకు ఓబీసీ హోదాపై సుప్రీంకోర్టు వ్యాఖ్య › 12

## 28వ సారి..

రేపు ఢిల్లీకి రేవంత్ › 11








మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సోమవారం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆవిష్కరించిన అనంతరం.. క్షీరాభిషేకం చేస్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### తలరాత మారుస్తనని.. తల్లిని మారుస్తవా?

# ఇదేనా మార్పు?

- ప్రభుత్వాలు మారితే తల్లులు మారుతరా?
- చరిత్రను మార్చాలనుకునేది మూర్ఖులే!
- ఇది ఈ నేల అస్తిత్వం, ఆత్మగౌరవంపై దాడి
- రాజసం ఉట్టిపడే తల్లి రూపాన్ని మార్చేశారు
- దివాలాకు ప్రతిరూపంగా 'కాంగ్రెస్ తల్లి'
- ఆ తల్లిని సగౌరవంగా గాంధీభవన్‌కు పంపుతం
- మేడ్చల్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- నేడు తెలంగాణ తల్లికి క్షీరాభిషేకాలు
- రాష్ట్రమంతా నిర్వహించాలని కేటీఆర్ పిలుపు

"ఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవాన్ని జరుపుతారట. సోనియా బర్త్‌డే అధికారికంగా జరపడం కోసం తెలంగాణ తల్లిని అడ్డం పెట్టుకున్నారు. నిన్న బలిదేవత అన్నారు. నేడు బర్త్‌డే జరుపుత అంటున్నారు. అందుకోసమే విగ్రహం మార్పు పేరుతో తతంగం. అవతరణ దినోత్సవం పేరిట డ్రామా! - కేటీఆర్

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 9(నమస్తే తెలంగాణ): ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రజల తలరాతలు మారాలి తప్ప తల్లుల విగ్రహాలు కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పేర్కొన్నారు. మార్పు తీసుకొస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తీసుకొచ్చిన మార్పు ఇదేనా? అని ఎద్దేవా చేశారు. రాజసం ఉట్టిపడే తెలంగాణ తల్లి రూపాన్ని మార్చిన › 3వ పేజీలో

*ఒకవైపు తెలంగాణ తల్లి కొత్త విగ్రహం సంబురాలు.. మరోవైపు తెలంగాణ మహిళలపై పోలీసుల కీచకకాండ! సోమవారం ఒకేరోజు రెండు భిన్న దృశ్యాలు కనిపించాయి. మాటలకు, చేతలకు మధ్య పొంతన లేని రేవంత్ సర్కారు తీరుకు ఇవి అద్దం పట్టాయి. ఆశా కార్యకర్తలపై మగ పోలీస్ అధికారులు కర్కశంగా వ్యవహరించారు. చీరలు లాగుతూ.. ఎడాపెడా కొడుతూ దమనకాండ సాగించారు.*





సోమవారం కోఠిలోని డీఎంఈ కార్యాలయం వద్ద ఆశా కార్యకర్తలతో పోలీసులు కర్కశంగా వ్యవహరించారు. వారిని బలవంతంగా డీసీఎం వ్యాన్‌లోకి ఎక్కించడంతోపాటు.. ఓ మహిళ చీరను లాగుతున్న సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్. ఫోన్లో చిత్రీకరిస్తున్న సీఐ శ్రీనివాస్, పోలీసులు

### ఆశాలపై దమనకాండ

# తెలంగాణ తల్లులపై కీచక పర్వం

- ఆశా కార్యకర్తలపై పోలీసుల దౌర్జన్యం
- మహిళల చీరలు లాగి.. పిడిగుద్దుల వర్షం
- ఏసీపీ శంకర్, ఎస్ఐ శ్రీనివాస్ కర్కశం
- ఒకరు చెయ్యి.. మరొకరు చీరలాగిన వైనం
- స్పృహతప్పి పడినా వదలని అమానుషం
- వ్యాన్లలోకి ఎత్తి పడేసిన మగ పోలీసులు
- అధికారంలోకి రాగానే ఆశా కార్యకర్తల వేతనం 18 వేలు చేస్తామని కాంగ్రెస్ హామీ
- ఏడాది పూర్తయినా ఎటూతేల్చని సర్కార్
- వారిపైకి పోలీసులను ప్రయోగించిన ప్రభుత్వం
- వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చినవారిపై దాష్టీకం
- ఉస్మానియా దవాఖానలో బాధితులకు చికిత్స
- పోలీసుల తీరుపై ఎన్‌హెచ్ఆర్సీకి ఫిర్యాదు

హైదరాబాద్/సిటీబ్యూరో/సుల్తాన్‌బజార్, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ): వేతనాలు పెంచాలని కోఠిలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చిన ఆశా వర్కర్లపై పోలీసులు క్రూరంగా వ్యవహరించారు. మహిళా పోలీస్ సిబ్బంది ఉన్నప్పటికీ, ఆశా కార్యకర్తలపై మగ పోలీసులు దమనకాండ సాగించారు. చీరపట్టి లాగుతూ, ఎడాపెడా కొడుతూ, కిందపడేసి లాగుతూ బీభత్సం సృష్టించారు. ఇన్‌స్పెక్టర్‌పై ఒక మహిళ చేయిచేసుకున్నదని ఆరోపిస్తూ మరింత రెచ్చిపోయారు. అయితే, ఆ ఇన్‌స్పెక్టరే తనపై ఎలాంటి దాడి జరగలేదని చెప్తున్నా వినకుండా మగ పోలీసులు, మహిళా పోలీసులు కలిసి డీసీఎంలో ఉన్న ఆశా వర్కర్లను ఎగిరెగిరి కొడుతూ దాష్టీకాన్ని ప్రదర్శించారు. ఒకవైపు అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగానే మరోవైపు పోలీసులు మహిళలపై సాగించిన దౌర్జన్యకాండను చూసి రాష్ట్ర ప్రజలు నివ్వెరపోయారు. ఈ ఘటనలో పలువురు ఆశా కార్యకర్తలకు › 10వ పేజీలో


